ప్రజాశక్తి

మంగళవారం 26 నవంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



వాయుగండం

- మేఘావృతమైన ఆకాశం
- హడావుడిగా యంత్రాలతో వరి కోతలు
- రైతుల్లో ఆందోళన
- 75 కిలోల బస్తాకు రూ.240 కోత

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సోమవారం సాయంత్రం నుంచి ఆకాశం మేఘావృతమైంది. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తుండటంతో పంట చేతికందే సమయంలో వాయుగుండం ఏర్పడటంపై వరి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వర్షాలు కురిస్తే ఎక్కువగా నష్టపోవాల్సి వస్తుందని తేమ ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని ఆరబెట్టే అవకాశం లేక మిల్లర్లు అడిగిన ధరకు అమ్ముకుంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో జిల్లాల అత్యధికంగా 1,51,718 హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంట సాగు చేశారు. ప్రస్తుతం యంత్రాలతో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. రబీలో రెండో పంట మినుము అవ్వని ప్రాంతాల్లో ఖరీఫ్ వరి కోతలు, నూర్పిడికి యంత్రాలను ఉపయోగిస్తారు. మినుము పండే ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులతో (మిగతా 2లో)



గన్నవరంలో ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతులు

35 రోజులే గడువు

- పల్లె పండుగ పనులు పూర్తయ్యేనా?
- ఇంకా కేటాయింపులు దశలోనే వందలాది పనులు
- 222 కిలోమీటర్లు...1933 సిసి రోడ్లు
- 31.82 కిలోమీటర్లు... 33 బిటి రోడ్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో మొదటి దశలో ఎంపిక చేసిన పనులు డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం చెపుతున్నా ఇప్పటికి వందలాది పనులు ఇప్పటికి ప్రారంభం కాలేదు. కొన్ని ప్రాంతాల్లో పనులను వెండార్లకు కేటాయించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ధేశించిన గడువులోగా ఈ పనులు పూర్తి చేయడంపైనా, హడావుడిగా జరుగుతున్న ఈ పనుల్లో నాణ్యతలపైనా సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

మొదటి దశ రోడ్లు ఇలా

మొదటి దశలో కృష్ణాజిల్లాలో రూ.140 కోట్లతో 1933 సిమెంట్ రోడ్లు 222 కిలో మీటర్లు, రూ.9.19 కోట్లతో 33 బిటి రోడ్లు 31.82 కిలో మీటర్ల నిర్మించాలి. మరో 35 రోజుల్లో ఈ పనులు పూర్తి చేయాల్సి ఉంది. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నిర్మాణం పూర్తయిన రహదారుల ప్రారంభం 2026 జనవరి 14 సంక్రాంతి పండుగ వాతావరణంలో జరగాలని చెబుతోంది. జిల్లాలో ఇప్పటి వరకు 1350 సిసి రోడ్లు, 15 బిటి రోడ్లు పనులను వెండార్లకు కేటాయించారు. మరో 583 సిసి రోడ్లు, 18



బిటి రోడ్లు పనులు ప్రారంభం కాలేదు.

ప్రజాప్రతినిధుల సిఫార్సులే కీలకం

మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో చేపడుతున్న ఈ పనులను ఎంపిడివో దగ్గర రిజిస్టర్ అయిన వెండర్లకు నామినేటెడ్ పద్ధతిలో కేటాయిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫార్సు చేసిన వెండర్లకు మాత్రమే వర్కులు కేటాయిస్తున్నారు. కొన్ని వర్కులకు ప్రజాప్రతినిధులు సిఫార్సుల్లో జాప్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో వెండర్లకు వర్కులు కేటాయింపులో జాప్యం (మిగతా 2లో)

అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధే లక్ష్యం

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా డా.జి.లక్ష్మీశ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ

అత్యంత కీలకమైన ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడం చాలా ఆనందంగా ఉందని, జిల్లాను అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం ఆయన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా అవకాశమిచ్చినందుకు సిఎం, డిప్యూటీ సిఎంలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాకు గతంలో కలెక్టర్లుగా పనిచేసిన వారి బాటలో నడుస్తూ, ప్రజాప్రతినిధుల సహకారంతో, అధికారుల సమన్వయంతో జిల్లాను అన్ని



బాధ్యతలు స్వీకరిస్తున్న లక్ష్మీశ

విధాలా ప్రగతి దిశగా నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా, ప్రణాళికాయుతంగా పనిచేస్తూ, సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల అమల్లో జిల్లా ముందు వరుసలో నిలిచేలా చూస్తానన్నారు. కలెక్టర్ లక్ష్మీశకు జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాసరెడ్డి, (మిగతా 2లో)

విమానాశ్రయ విస్తరణకు భూములిచ్చిన

రైతులకు ప్లాట్లు కేటాయింపు



ధ్రువపత్రాన్ని అందజేస్తున్న రాజకుమారి

విజయవాడ: కృష్ణాజిల్లాలోని గన్నవరం విమానాశ్రయ నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు ఎపి సిఆర్‌డిఎ కమిషనర్ ఆదేశానుసారం రిటర్నబుల్ ప్లాట్లు కేటాయింపుల నిమిత్తం విజయవాడ ఎపి సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. 2016లో విమానాశ్రయ విస్తరణ నిమిత్తం 12.5 ఎకరాల భూములిచ్చిన 20 మంది రైతులకు 24 రెసిడెన్షియల్ ప్లాట్లు, 15 కమర్షియల్ ప్లాట్లు మొత్తం 39 ప్లాట్లు అందజేశామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) బిఎల్‌ఎన్ రాజకుమారి తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్లను రైతుల సమక్షంలో ఈ-లాటరీ విధానంలో అందజేశామన్నారు. ఈ-లాటరీలో ప్లాట్లు పొందిన రైతులకు భౌగోళికంగావారి ప్లాట్లు ఎక్కడ కేటాయించబడ్డాయో వివరించడానికి ప్రత్యేకంగా జిఐఎస్ సిబ్బందిని, గ్రామ సర్వేయర్లను నియమించామన్నారు. రిటర్నబుల్ ప్లాట్లు పొందిన రైతులకు సౌకర్యంగా ఉండేందుకు అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసిందన్నారు. లాటరీలో ప్లాట్లు పొంది ప్రొవిజినల్ సర్టిఫికెట్లు (మిగతా 2లో)

నేడు కార్మిక, రైతు సంఘాల ర్యాలీ

విజయవాడ: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళవారం కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని ఆర్‌డిఒ, మండల కేంద్రాల వద్ద కార్మిక, రైతు సంఘాల సమన్వయ కమిటీ ఆధర్వంలో ధర్నాలు నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా విజయవాడలో ఉదయం 10.30 గంటలకు తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ, అనంతరం సభ జరుగుతుంది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు.



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు

108 సర్వీసును ప్రభుత్వమే నిర్వహించాలి

- ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి : ఎమ్మెల్సీ లక్ష్మణరావు
- ఉద్యోగులకు అండగా సిఐటియు : ఎ.వి.నాగేశ్వరరావు
- నేటి నుంచి సమ్మె : 108 యూనియన్ నాయకులు

వార్త మెయిన్‌లో

యువతలో స్ఫూర్తినింపేందుకు 'యువ కెరటాలు' : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

యువతకు స్ఫూర్తిదాయకంగా 'యువ కెరటాలు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సోమవారం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, అధికారులతో కలిసి మంత్రి యువ కెరటాలు కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల వల్ల నిస్తేజంగా ఉన్న యువతను చైతన్యవంతం చేయడానికి జనవరి మొదటి వారంలో యువ కెరటాలు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. టూరిజం అభివృద్ధిలో భాగంగా వచ్చే ఫిబ్రవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తామన్నారు. మచిలీపట్నం పోర్టు పనులు, ఫిషింగ్ హార్బర్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రెండు వారాలకోసారి పోర్టు పనులు సమీక్షిస్తున్నట్లు తెలిపారు. బందరులో పెండింగ్‌లో ఉన్న రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ యువతలో దాగివున్న సృజనాత్మకత, టాలెంట్ వెలికి తీసి వారిని ఆ దిశగా ప్రోత్సహిస్తే జీవితంలో వారు ఎదగగలరని, ఇందుకు యువకెరటాలు కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. పాఠశాల, కళాశాలల స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. యువతను మోటివేట్ చేయడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇస్రో, ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, సైబర్ క్రైమ్ వంటి పలు విషయాల్లో అవగాహన పెంపొందించేందుకు స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు ప్రముఖులతో మోటివేషనల్ స్పీచెస్ ఇప్పించడం, జీవితంలో ఎంతో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించిన వ్యక్తులతో స్ఫూర్తి దాయక ప్రసంగాలతో యువతలో చైతన్యం తీసుకురావడం యువకెరటాలు ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం కృష్ణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిసెంబర్ 10 నుండి 12 వరకు విజయవాడ కేబీఎన్ కళాశాలలో నిర్వహించే కృష్ణా తరంగ్ బ్రోచర్‌ను మంత్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే శోభన్ బాబు, రెక్టార్ బసవేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, ఆర్‌డిఒ కె.స్వాతి, డీఈవో రామారావు, డీఎస్పీ ఎండి అబ్దుల్ సుభాని, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, టూరిజం అధికారి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



మొదటిపేజీ తరువాయి

అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధే లక్ష్యం

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర సంఘ ప్రతినిధులు ఆర్‌వీ రోహిణీదేవి, జాహ్నవి, సూర్యారావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడ నగర కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

సిఎంను కలిసిన కలెక్టర్



ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డా. జి.లక్ష్మీశ సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసి పారదర్శకమైన సేవలు అందించాలని, జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

రైతులకు ప్లాట్లు కేటాయింపు

అందుకున్న వారం రోజుల్లోపు సంబంధిత రిజిస్ట్రేషన్ కేంద్రాలకు వెళ్లి రైతులు రిజిస్ట్రేషన్ క్రతువును పూర్తి చేసుకోవాలని రాజకుమారి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్, గుడివాడ ఆర్డీఓ బాలసుబ్రహ్మణ్యం, గన్నవరం తహసీల్దార్ శివయ్య, తహసీల్దార్ కె.అరుణాదేవి, ప్రిన్సిపల్ ప్లానర్ ఆర్.నాగేశ్వరావు, ఐటీ ప్రాజెక్టు మేనేజర్ ఎం.లక్ష్మీప్రసన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

35 రోజులే గడువు

జరుగుతోందని ఊహాగానాలు వినవస్తున్నాయి.

హడావుడిగా పనులు

వందలాది కిలోమీటర్ల రహదారులను మరో 35 రోజుల్లోనే పూర్తి చేయాల్సి ఉంది. ఈ రోడ్ల నిర్మాణం హడావుడిగా సాగుతోంది. జిల్లా నలుమూలల పనులు ఒకే సారి వర్కులు మొదలెట్టడంతో పనుల పర్యవేక్షణ అధికారులకు సమస్యగా మారింది. దీంతో నాణ్యతపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

నిరంతరం పర్యవేక్షణ

పి.వి.రమణారావు సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్

రోడ్ల పనులను ప్రభుత్వం నిర్దేశించిన గడువులో పూర్తి చేస్తాం. వర్కులు చేస్తున్న వెండార్లకు పెమెండ్ చెల్లింపులు సమస్య అవకుండా జాగ్రత్త తీసుకుంటున్నాం. ప్రతి గురువారం పేమెంట్‌డేగా నిర్వహిస్తున్నాం. రహదారుల నిర్మాణంలో నిర్ధేశించిన నాణ్యతా ప్రమాణాలపై అధికారులకు అవగాహన కల్పించాం. వర్కుల్లో ఎటువంటి లోపాలు జరగకుండా నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నాం.

వాయు'గండం'

వరి కోతలు కోయించి కుప్పలు వేయిస్తారు. ఈ ఏడాది పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కార్మికులతో కోత కోయించి పనవీ0ిద ఉన్న సమయంలో వర్షం కురిస్తే మొలకలొచ్చి ధాన్యం నాణ్యత దెబ్బతింటుంది. ఈ కారణంతో వాతావరణశాఖ హెచ్చరికలతో మినుము పండే ప్రాంతాల్లోనూ యంత్రాలతోనే కోతలు కోయిస్తున్నారు. యంత్రాలతో నూర్పిడి అయిన ధాన్యంలో తేమ 23 శాతంగా ఉంటుంది. యంత్రాలతో నూర్పిడి పూర్తయిన తర్వాత నాలుగు నుంచి ఐదు రోజులు ఆరబెడితే గానీ ప్రభుత్వం నిర్ధేశించిన 17 శాతంకు ధాన్యంలో తేమ తగ్గుతుంది. వాతావరణం సహకరించకపోవడంతో రైతులు ఆరబెట్టలేకపోతున్నారు.

తక్కువకు అమ్మకాలు

తేమ శాతం 17 ఉన్న ఎ గ్రేడ్ ధాన్యం 75 కిలోల బస్తాను రూ. 1740, కామన్ రకానికి రూ. 1725 ప్రభుత్వం కనీస మద్దతు ధరగా నిర్ణయించింది. అయితే తేమశాతం ఎక్కువగా ఉందని చెప్పి మిల్లర్లు డ రూ. 240 తగ్గించి రైతులకు బస్తాకు రూ. 1500, రూ. 1480గా నిర్ణయిస్తున్నారు. తగ్గించిన విలువను ప్రామాణికంగా తీసుకుని ధాన్యం అదనంగా తీసుకుంటున్నారు

ఖజానా అధికారిగా రవి బాధ్యతలు

ప్రజాశక్తి-విజయవాడ: ఎన్‌టిఆర్ జిల్లా ఖజానా అధికారి (డిస్ట్రిక్ట్ ట్రెజరీ, ఎకౌంట్స్ ఆఫీసర్)గా ఎ.రవి సోమవారం గవర్నర్‌పేట ఏఎంసీ కాంప్లెక్స్‌లోని జిల్లా ఖజానా కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖజానా శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. అనంతరం నూతన జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.



నేడు తిరువూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఈ నెల 26వ తేదీ మంగళవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సుశీలరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి డి. విక్టర్ బాబు, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావులు జాబ్‌మేళా నిర్వహిస్తారని తెలిపారు. ఈ జాబ్ మేళాలో మొత్తం 200 మందికి ఉద్యోగాలు కల్పిస్తారని పేర్కొన్నారు. యాక్సిస్ బ్యాంకులో 80 ఖాళీలన, మెడ్ ప్లస్లో 100 ఖాళీలను, సుధీర్ టింబర్ డిపోలో 20 ఖాళీలను భర్తీ చేస్తారని తెలిపారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయసు కలిగినవారై ఉండాలని పేర్కొన్నారు.

గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, కమిషనర్ ధ్యానచంద్ర



వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందే ప్రతి అర్జీని నిర్దిష్ట గడువులోగా అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ డా. నిధిమీనా, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి ప్రజల నుంచి 71 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీ అందిన వెంటనే క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కార ప్రక్రియ పెండింగ్ లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం చూపాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను చిట్టినగర్‌లో ఉన్న సర్కిల్-1 జోనల్ ఆఫీస్‌లో నిర్వహించారు. ప్రజా ఫిర్యాదులను స్వీకరిస్తూ సర్కిల్-1 పరిధిలో ఉన్న సమస్యల గురించి అధికారులతో చర్చిస్తూ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సర్కిల్-2, 3, కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న ఫిర్యాదుల స్వీకరణను పరిశీలించారు.

7న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

డిసెంబర్ 7న జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పరిధిలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మెగా సమావేశం నిర్వహించుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులతో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వచ్చే డిసెంబర్ నెల 7వ తేదీన అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం నిర్వహించాలని ప్రణాళిక రూపొందించిందన్నారు. ఇందుకు సంబంధించి ప్రతి అంశం పైన మార్గదర్శకాలను జారీ చేసిందని వాటిని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చదివి ఆ ప్రకారం సమావేశాన్ని విధిగా నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాలకు ప్రభుత్వం కొంత నిధులు విడుదల చేసిందని ఆ నిధులతో, దాతల సహకారంతో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు, సర్వ శిక్ష ఏపీసి రాముల నాయక్, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి రమేష్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సాల్మన్ రాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు



ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక (మీ కోసం)లో వినతిపత్రాలు అందించారు. జిల్లా అధికారులకు సోమవారం వినతిపత్రాలు అందించారు. ఔట్ ఫాల్ స్లూయిజ్‌కు మరమ్మతులు చేయాలని, ఉపాధి పనుల్లో అవినీతిపై విచారణ చేయించాలని, భర్త మరణ ధృవీకరణ పత్రం కోసం, అక్రమణకు గురైన భూమిని ఇప్పించాలని పలువురు వినతిపత్రం అందించారు.

ఔట్ ఫాల్ స్లూయిజ్‌కు మరమ్మతులు చేయాలి : ఎపి రైతు సంఘం

కోడూరు మండల పరిధిలోని రత్నకోడు డ్రైయిన్ ఔట్‌ఫాల్ స్లూయిజ్ పని చేయడం లేదు. సముద్రపు ఉప్పునీరు వ్యవసాయ భూముల్లోకి చొచ్చుకు వస్తోంది. నాలుగేళ్లుగా కోడూరు, ఉల్లిపాలెం, రామకృష్ణాపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో నాలుగు వేల ఎకరాల్లో పంటలు మునిగిపోతున్నాయి. ఈ ఏడాది పంటలు సాగు చేయలేకపోయాం. ఔట్‌ఫాల్ స్లూయిజ్‌కు వెంటనే మరమ్మతులు నిర్వహించాలని ఏపీ రైతు సంఘం కోడూరు మండల కమిటీ నాయకులు జొన్నలగడ్డ రాజగోపాలరావు, ఆయా గ్రామాల రైతులు పొనమాల కోటయ్య, వేములపల్లి సుబ్బారావు తదితరులు వినతిపత్రం అందించారు.

ఉపాధి పనుల్లో అవినీతి

నాలుగేళ్లుగా బందరు మండలం చిన్నాపురం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ చట్టం పనుల్లో భారీ అవినీతి జరుగుతోంది. 150 ఎకరాల భారీ చెరువుల్లో కలిసిపోయిన పంట బోదెలను ఏటా తవ్వినట్టు బిల్లులు చేసుకున్నారు. బిల్లుల కోసం ఇతర పంట బోదెల వద్ద ఫొటోలు దిగి పంపుతున్నారు.దీనిపై చర్యలు తీసుకోవాలని చిన్నాపురం గ్రామానికి చెందిన చెందిన మేరుగుమల్లి రామకృష్ణ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో ఈ అవినీతిపై చేసిన పిర్యాదును వెనక్కి తీసుకోవాలని తనకు డబ్బులు ఇచ్చి ప్రలోభపెట్టేందుకు కొందరు అధికారులు చూస్తున్నారని, జిల్లా అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

డెత్ సర్టిఫికెట్‌కు తిప్పుతున్నారు.

నా భర్త వెంకటేశ్వరరావు డెత్ సర్టిఫికెట్‌కు దరఖాస్తు చేస్తే ఇవ్వకుండా తిప్పుతున్నారని బందరు మండలం తాళ్ళపాలెంకు చెందిన కాటూరు సుబ్బరావమ్మ వినతిపత్రం సమర్పించారు.

స్వంత భూమిలో ఆక్రమణలు తొలగించండి

తన 23 సెంట్ల ఇంటి స్థలంలో ఆరు సెంట్లు ఇతరులు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, మరికొంత భూమిలో పంచాయతీ రోడ్డును ఏర్పాటు చేశారని ఈ ఆక్రమణలను తొలగించాలని కోరుతూ నాగాయలంక గ్రామానికి చెందిన బట్టు జయపాల్ వినతిపత్రం అందించారు.

11 మందిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు



ఘటన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : మండలం లోని బద్రిరాజుపాలెం గ్రామానికి చెందిన 11 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశామని ఎస్సై ఎం. అర్జున్‌రాజు తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామం లో ఆదివారం గంగానమ్మ పోతురాజు జాతర ఉత్సవం గ్రామస్తులు జరుపుకున్నారని, ఈ ఉత్సవ ఊరేగింపులో భాగంగా దళితవాడకు చెందిన యువకులు ట్రాక్టర్‌తో ఊర్లోకి వచ్చి ఊరేగింపు సంబరం చేసే సమయంలో కొందరు కులం పేరుతో దూషించడంపై ఘర్షణ చోటుచేసుకుని ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగిందన్నారు.. దళిత వర్గానికి చెందిన యువకులను చొక్కాలు చించి, కులం పేరుతో దూషించారని వల్లూరు లక్ష్మయ్యతో పాటు మరి కొంత మంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు వంశీకష్ణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, రామిరెడ్డి, పార్థసారధిరెడ్డితో పాటు మొత్తం 11 మందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బద్రిరాజుపాలెం ఘటనపై గుడివాడ సబ్ డివిజన్ డిఎస్పి ఎండి అబ్దుల్ శుభన్ సోమవారం సంఘటనా స్థలానికి చేరుకుని ఎస్సై అర్జున్ రాజు, సిఐ చిట్టిబాబు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి గ్రామస్తుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బిఎల్‌ఓ విధుల నుంచి మినహాయించాలని వినతి

ప్రజాశక్తి-చల్లపల్లి : బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్‌ఓ) డ్యూటీ విధుల నుంచి వీఆర్వోలను తప్పించినట్లుగా పని ఒత్తిడితో తలమునకలవుతున్న తమను కూడా బిఎల్‌ఓ విధుల నుంచి తొలగించాలని కోరుతూ చల్లపల్లి మండల సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు చల్లపల్లి ఇన్చార్జి తహసిల్దార్ శ్రీలతకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రకాల సర్వేలు,పెన్షన్లు పంపిణీ, జియో టాగింగ్ వంటి అనేక రకాల పనుల కారణంగా తీవ్ర ఒత్తిడిలో ఉన్న తమకు బిఎల్‌ఓ డ్యూటీలు నిర్వహించడం మరింత ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకుని బిఎల్‌ఓ విధుల నుంచి తమను తప్పించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. చల్లపల్లి మండలంలోని సచివాలయాలలో పని చేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

గురజాడ కవితా వైభవంపై సదస్సు

ప్రజాశక్తి - గుడివాడ : సమ సమాజ హితం కోసం గతంలోనే దూరదృష్టితో సమాజ హితమే లక్ష్యంగా గురజాడ వెంకట అప్పారావు వాసిన రచనలు ఈనాటికి నిత్యం విరాజిల్లుతూ ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తున్నాయని ప్రముఖ ప్రవచన కర్త వలివేటి వెంకటశివరామమూర్తి అన్నారు. సోమవారం స్థానిక ఆంజనేయ పేటలోని సిపిఎం కార్యాలయం సుందరయ్య భవన్‌లో భారతీ సమితి ఆధ్వర్యంలో గురజాడ కవితా వైభవంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా శివరామ కష్ణమూర్తి గురజాడ రచనలపై వివరణాత్మక, విశ్లేషనాత్మక ప్రసంగం చేశారు. ఈనాటి యువతకు గురజాడ రచనలపై మరింత అవగాహన పెంచేందుకు ప్రతి ఒక్కరు కషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తిని సత్కరించారు. సమితి అధ్యక్షులు డి.ఆర్.బి ప్రసాద్, కార్యదర్శి మోకా మాధవరావు, సమితి కార్యవర్గ సభ్యులు జన్ను చిరంజీవిరావు, చోడవరపు రూప, అవిర్నేని వెంకటేశ్వరరావు, కె ఎస్ అప్పారావు, ఎల్ శిరీష, రాజకుమారి, లంకా సురేంద్ర, కొమ్ము సురేష్, ఆర్‌సిపి రెడ్డి పాల్గొన్నారు.



శివరామకృష్ణమూర్తిని సత్కరిస్తున్న దృశ్యం

త్వరలో ఐటి ఉచిత ఆన్‌లైన్ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు : లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ సంస్థ స్థాపించి 22 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా లెజెండ్స్ ఐటీ ట్రైనింగ్ టీమ్ పర్యవేక్షణలో 6వ ఉచిత ఆన్లైన్ ఐటీ ట్రైనింగ్ ప్రారంభి స్తున్నట్లు లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ వ్యవస్థాపకులు పూతబోయిన అయ్యప్ప స్వామి తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో చాలామంది గ్రాడ్యుయేట్స్ ఇనిస్టిట్యూట్ కు వెళ్ళి ఐటీ కోర్సులు నేర్చుకోలేక సమయం వధా అవుతున్న తరుణంలో లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ వారందరికీ చేయూతగా ఉండి పలు ఐటీ టెక్నాలజీస్ లో మంచి ప్రావీణ్యం ఉన్న ఉద్యోగులతో ఐటీ కోర్సులు ఆన్లైన్ ద్వారా ట్రైనింగ్ ఇస్తామన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జాయిన్ అవ్వదలచుకున్న వారికి లాప్టాప్ లేదా కంప్యూటర్ సిస్టం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ ఆన్లైన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్లో జాయిన్ అవ్వడానికి ఆసక్తి ఉన్నవారు వారి బయోడేటాను మెయిల్ చేయవలని కోరారు. బయోడేటా పరిశీలించిన అనంతరం ఫోన్ ద్వారా లెజెండ్స్ సోషల్ సర్వీసెస్ ఐటీ టీమ్ సంప్రదిస్తుందన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కోడూరు : పల్లెలు అభివృద్ధి చెందాలంటే కూటమి సర్కార్‌తోనే సాధ్యమని కోడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కోడూరు 9వ వార్డులో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు 6.20 లక్షల రూపాయలతో సిమెంట్ రహదారి నిర్మాణానికి మండల కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. బండే శ్రీనివాసరావు జనసేన నాయకులు ఉల్లి శేషగిరి, బచ్చు వెంకటేష్ ,దామెర్ల నారాయణ, ఎంపీటీసీ సభ్యులు తిమ్మన నాంచారయ్య, మెండు గోపాలరావు పాల్గొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల నుండి అందే అర్జీలను అత్యధిక ప్రాధాన్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌ఓ కే చంద్రశేఖర రావు, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి మచిలీపట్నం ఆర్డిఓ కే.స్వాతి లతో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మీ కోసంలో వచ్చే అర్జీలు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని కాబట్టి ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం మాతృత్వం ఒక వరయి-దత్తత దానికి మరో మార్గం అంటూ మహిళా శిశు సంక్షేమ శాఖ రూపొందించిన ఫ్లెక్సీ పోస్టర్ను జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంతర్జాతీయ దత్తత మాసోత్సవంలో భాగంగా ఈసారి పోస్టర్ కేర్ - పోస్టర్ అడాప్షన్ ద్వారా పెద్ద పిల్లలను దత్తత చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈవో కే కన్నమనాయుడు,డ్వామా పీడీ శివప్రసాద్ యాదవ్,డీఈవో,పి వి జె .రామారావు,మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్, డీఎస్ఓ పి పార్వతి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి హౌసింగ్ విడి వెంకటరావు పాల్గొన్నారు.



మాతృత్వ పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరంలోని వేములపల్లి లక్ష్మి అన్నపూర్ణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాల దుర్వినియోగంపై అవగాహనా కార్యక్రమాన్ని స్క్రీన్ ప్రొజెక్టర్ ద్వారా అవగాహనా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ షేక్ నజ్మహెబ్ తుల్లా మాట్లాడుతూ.మత్తు వదిలితేనే భవిష్యత్తు అని , మత్తు పదార్థాల జోలికి వెళ్ళద్దు అని, తెలిసో తెలియక మాదకద్రవ్యాలకు అలవాటు చేసుకుంటున్నారని తెలిపారు. మత్తు పధార్థాలతో బతుకు దుర్భరం చేసుకోవద్దు అని, ఎటువంటి మత్తు పధార్థాలు తీసుకున్నా అవి ప్రాణాంతకమే అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు పార్వతి, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినీలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

సందడిగా కార్తీక వనసమారాధనలు



రావిని ఘనంగా సత్కరిస్తున్న పట్టణ కళాకారుల సంఘం

ప్రజాశక్తి - గుడివాడ : కులం మతం లేకుండా పట్టణ కళాకారుల సంఘం కార్తీక వన సమారాధనను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం స్థానిక ఎన్‌జివో హెూమ్‌లో పట్టణ కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షుడు నెరుసు చింతయ్య ఆధ్వర్యంలో కార్తీక వనసమారధన నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత జాషువగారి మనవడు డా॥సుశీల్‌కుమార్, భారతీలు ఆలపించిన గేయాలు సభకులను అలరింపచేశారు. తణుకుకు చెందిన సాయి వినూత్నరీతిలో చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన భోజనాలను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ మాజీ ఛైర్మన్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు ప్రారంభించారు. సంఘ సలహదారుడు స్వామిదాసు అధ్యక్ష, కార్యదర్శులు కొడాలి రాజా, గాజులపల్లి కొండయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యాత్రికులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

ఆఖరి కార్తీక సోమవారం కావడంతో పట్టణంలోని ప్రధాన ఆలయాలైన శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం, శ్రీ గౌరీశంకరస్వామి వారి దేవస్థానం, శ్రీ ఆనందేశ్వర స్వామి వారి దేవస్థానం, శ్రీ రామలింగేశ్వర దేవాలయల్లో తెల్లవారుజాము 4 గంటల నుండి భక్తులు దీప పూజలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నానట్లు దేవాదాయ శాఖ అధికారి కందుల గోపాలరావు తెలియజేశారు. **ప్రజాశక్తి-మోపిదేవి** : కష్ణానది పాయల మధ్య దినదిన అభివద్ధి చెందుతున్న బాలశివశంకర దేవస్థానంలో సోమవారం భారీ కార్తిక వన సమారాధన జరిగింది. దాదాపు 5వేల మంది ప్రజలు ఈ అన్నదానంలో పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త గుడిసేవ విజయలక్ష్మి అమ్మ పర్యవేక్షణలో ప్రతి సోమవారం అన్నదానం చేస్తున్నారు. ఆఖరి సోమవారం కావడంతో భక్తులు పోటెత్తారు. మోపిదేవి మండలం కోసూరు వారి పాలెం వైపు నుంచి అవనిగడ్డ మండలం దక్షిణ చిరువోలు లంక వైపు నుంచి భక్తులు పడవల మీద కష్ణా నది పాయ దాటి పెద్ద సంఖ్యల తరలించారు.

మెట్లు, డ్రెయిన్ల నిర్మాణం ప్రారంభం



మెట్లకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ రత్నకుమారి

ప్రజాశక్తి - భవానీపురం : స్థానిక 44వ డివిజన్ నాలుగు స్తంభాల సెంటర్ వడ్డెర వారి కొండ పైన రూ.ఐదు లక్షలతో మెట్లు, డ్రైనుల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు స్థానిక కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి చెప్పారు. సోమవారం మెట్లు, డ్రైన్ల నిర్మాణ పనులను రత్న కుమారి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డివిజన్ ప్రజల సమస్యల ను ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపి కేశినేని శివనాథ్ దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే వారు ఆయా సమస్యల పరిష్కారానికి తగిన విధంగా ఆదేశాలిస్తున్నారని ఆమె వివరించారు. టిడిపి సీనియర్ నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి, పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో విజయవాడ నగరాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెప్పారు. దీన్లో భాగంగానే 44వ డివిజన్ అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బడుగు గణేష్, గుంజ నాగరాజు, స్థానిక పెద్దలు వీరంకి సత్యనారాయణ, వల్లపు రాము, సచివాలయం సెక్రటరీ హర్షిత, కాంట్రాక్టర్ కుంచం బాలకృష్ణ పాల్గొన్నారు.



దుర్గమ్మను దర్శించుకున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మిశ కుటుంబసభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఆలయ ఈఈ కెవిఎస్.కోటేశ్వరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆలయ వేదపండితులు వీరికి వేదాశీర్వచనం చేయగా ఈఈ శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

వీధిలైట్లు ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల విషయమై కమిషనర్‌కు తెలిపి 50వ డివిజన్‌కార్పొరేటర్ బోయి సత్యబాబు వీధిలైట్లు వేయించారు. పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్లో చీకటిగా ఉండే ప్రాంతాల్లో అసాంఘిక శక్తుల వల్ల పడుతున్న ఇబ్బందులను ప్రజలు కార్పొరేటర్ సత్యబాబు దష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై కమిషనర్‌కి సమస్యను వివరించి 170 సచివాలయం ద్వారా వీధిలైట్లు సోమవారం వేయించారు. గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో ఆర్‌సిఎం స్కూలు వెనుక గంగాళమ్మ గుడి వద్ద క్వారీ ప్రాంతంలో కూడా కొత్తగా విద్యుత్ స్తంభాలు లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో వీధిలైట్లు వేయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్థానిక ప్రజలు దుర్గారావు, రమణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.



దగ్గరుండి వీధిలైట్లు వేయిస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు

బీటలువారిన గోడలు... పెచ్చులూడిన శ్లాబు

బిక్కుబిక్కుమంటూ విధుల నిర్వహణ



పెచ్చులూడిన శ్లాబు



స్తంభాల్లోనుంచి బయటికి వచ్చిన ఇనుప చువ్వలు



శిథిలావస్థలో ఉన్న భవనం

ప్రజాశక్తి - జి.కొండూరు : శ్లాబ్ పెచ్చులు ఊడాయి... స్తంభాలు, గోడలు బీటలువారాయి. ఆ స్తంభాల్లోనుంచి ఇనుపచువ్వలు బయటికి కనిపిస్తున్నాయి. ఇప్పటికే 2 సార్లు మరమ్మతులు జరిగాయి. ఎప్పుడు కూలిపోతుందో అన్న భయంతో బిక్కుబిక్కుమంటూ ఉద్యోగులు, పనుల మీద వచ్చే ప్రజలు భయపడాల్సి వస్తోంది. ఇదంతా 23 ఏళ్ల క్రితం నిర్మించిన జి.కొండూరు మండల ప్రజా పరిషత్ భవనం పరిస్థితి. దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుంది అప్పటి కాంట్రాక్టరు ఎంత నాణ్యతను పాటిస్తూ ఈ భవనం నిర్మించారో అంటూ మండల వాసులు పెదవి విరుస్తున్నారు.

1999లో ఈ భవనానికి శంకుస్థాపన చేసి 2001కల్లా పూర్తిచేసి ప్రారంభించారు. ఈ 23 ఏళ్లకే దీనికి రెండుసార్లు మరమ్మత్తులు చేయడం విశేషం. ఒక మండల అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఉండే భవనానికే ఈ పరిస్థితి ఉంటే ఇక సాధారణ ప్రజల సమస్యలు ఎలా తీరుస్తారనే విమర్శలు గుప్పుమంటున్నాయి. మండల ప్రజా పరిషత్ భవనంలో సమావేశాలు నిర్వహించే హాల్ పూర్తిగా ధ్వంసమై గోడలు బీటలు వారి ప్రమాదకరంగా ఉంది. దీంతో మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానికంగా ఉన్న ఓ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో మొత్తం 10 మంది సిబ్బంది ఉన్నారు. నిత్యం నాయకులు, ప్రజలు అనేక పనులు నిమిత్తం కార్యాలయానికి వచ్చి వెళ్తూ ఉంటారు. భవనం ఏ సమయంలోనైనా కూలితే తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రిస్మస్ మండల దినాలు ప్రారంభం



దీపకాంతుల్లో షాలేమ మినిస్ట్రీస్ చర్చి

ప్రజాశక్తి - భవానీపురం : విద్యాధరపురం కొట్టేటి కోటయ్య వీధిలో గల షాలేము మినిస్ట్రీస్‌లో గల చర్చిలో పవిత్ర మాసపు మండల దినాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మండల దినాల్లో ప్రతిరోజు ఉదయం క్రైస్తవులంతా నాలుగు గంటలకు లేచి దేవుని సన్నిధిలో ప్రార్థన పూర్వకంగా సిద్ధపడి ప్రతి గృహాన్ని దర్శించి క్రిస్మస్ పర్వదినం కొరకు ఏర్పాట్లు ప్రారంభించారు. 5వతేదీ వరకు ఇవి కొనసాగుతూ ఉంటాయని అందరూ పాల్గొనాలని కోరారు.

కిరణ్ కుమార్ కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గ చందర్లపాడు మండలం పొక్కునూరు టిడిపి నాయకులు కోమటి కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పరామర్శించారు. ఇటీవల కాలంలో కిరణ్ కుమార్ అకాల మరణం చెందగా వారి పొక్కునూరులోని వారి స్వగృహంలో దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా పాల్గొన్నారు.

నేటి నుండి గ్రామసభ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి పనులు గుర్తించేందుకు గ్రామ సభల నిర్వహణ ఈ నెల 26 నుండి ప్రారంభం కానున్నాయని ఎపిఒ ఆడిమెల్లి భాస్కరరావు తెలిపారు. 26న అన్నేరావుపేట, రంగాపురం, 27న కూనపరాజుపర్వ, కుదప, ముచ్చినపల్లి, 28న పాతనాగులూరు, నరుకుళ్ళపాడు, శ్రీరాంపురం, 29న మద్దులపర్వ, రుద్రవరం, 30న నాగులూరు, రెడ్డిగూడెం గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జరుగుతాయని తెలిపారు. నూతనంగా జాబ్ కార్డులు జారీ చేయడం, మృతుల పేర్లు తొలగించడం వంటివి చదువుతారనీ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు ఆసక్తి కలిగేలా బోధించాలి



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

విజయవాడ : తరగతి గదుల్లో విద్యార్థులకు ఆసక్తిని కలిగించడానికి ఉపాధ్యాయులు ఆటలు, పాటలు, కథల రూపంలో బోధించాలని విజయవాడ నార్త్ మండల విద్యాధికారి ఎమ్.వి.వెంకటరత్నం అన్నారు. సోమవారం ఆయన 59వ డివిజన్‌లోని ఎం.కె.బేగ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎలిమెంటరీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్.ఇమామ్ బాషాతో కలిసి ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు, విద్యా పరమైన అంశాల గురించి వారికి విశదీకరించారు. అనంతరం డొక్కా సీతమ్మ భోజన పథకాన్ని పరిశీలించి, స్వయంగా విద్యార్థులకు వడ్డించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఎం.డి.ఎం.నిర్వాహకులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల బోధన విషయాలను గురించి కొన్ని సూచనలిచ్చారు.

వెండి ఊయల రేకులు బహూకరణ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానానికి శ్రీ స్వామివారి కైంకర్యాల నిమిత్తం వత్సవాయికి చెందిన దుడ్డి శ్రీనివాసరావు 2 కేజీల 200గ్రాముల వెండి ఊయల రేకులు సమర్పించారు. దాతలకు ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు అందజేశారు.



టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 38వ డివిజన్‌లో టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జి నందం భవానీ ప్రసాద్, చీదేళ్ళ సతీష్. భీమరశెట్టి ఈశ్వర్, అనంతలక్ష్మి తదితరులు పాల్గొని సభ్యత్వ నమోదు చేశారు. సభ్యత్వం రూ.100లతో నిర్వహిస్తున్నామని, ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల నుండి స్పందన వస్తుందని భవానీప్రసాద్ తెలిపారు.

ఇంటి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇళ్లలేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే ఇళ్లివ్వాలని కోరుతూ సోమవారం 53వ డివిజన్ కొత్తపేటలోని అల్లాడివారివీధి వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సిపిఐ నగర కమిటీ పిలుపులో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కొట్టు రమణారావు, డివిజన్ పార్టీ సహాయ కార్యదర్శి రాయన గురునాథం, మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి బంక ఝాన్సీ లక్ష్మి, డివిజన మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నారు.



రహదారులు బాగు చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో ప్రధాన రహదారులు బాగుజేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపియం కృష్ణా జిల్లా కమిటీ తరపున జిల్లా కార్యదర్శి వై నరసింహారావు డిమాండ్ చేశారు. ఈనెల 24వ తేదీన అవనిగడ్డ నుండి విజయవాడకు కరకట్ట పై వస్తున్న సూపర్ లగ్జరీ బస్సు తోట్లవల్లూరు వద్ద కృష్ణానదిలోకి దూసుకుపోయి ప్రయాణీకులు ప్రాణాపాయం నుండి బయటపడ్డారాని ,అలాగే కొద్ది రోజుల క్రితం గుడివాడ నుండి విజయవాడ వస్తున్న నాన్ స్టాప్ బస్సు వానపాముల వద్ద కాలువలోకి దిగిపోయిందన్నారు. ఇటీవల మరొక బస్సు వెంట్రప్రగడ వద్ద రోడ్డు దిగిపోయి ప్రమాదం తప్పిందన్నారు. జిల్లాలో విజయవాడ- బందరు రోడ్డుకి తోడుగా విజయవాడ నుండి గుడివాడ రోడ్డు, విజయవాడ నుండి కరకట్ట మీదగా అవనిగడ్డ వెళ్ళే రోడ్లు ప్రధాన రహదారులుగా ఉన్నాయని, గత ఎన్నో ఏళ్ళుగా రిపేర్లకు నోచుకోక పోవడంతో గోతులుపడి ప్రయాణికులకు చుక్కలు కనిపిస్తున్నాయన్నారు. విజయవాడ గుడివాడ రోడ్డు బాగు చెయ్యాలని సిపియం ఆధ్వర్యంలో ఇటీవల పెద్దయెత్తున ఆందోళనలు, పాదయాత్ర నిర్వహించామని గుర్తు చేశారు. ప్రజలకు రోడ్లు ప్రాణాంతకంగా మారినా పాలకులు, అధికార్లు మాటలు చెబుతున్నారు తప్ప రోడ్ల రిపేరుకు తగు చర్యలు తీసుకోకపోవడాన్ని సిపియం కష్ణాజిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాబట్టి వెంటనే రోడ్లు బాగు చేసి ప్రజల ప్రాణాలు కాపాలని డిమాండ్ చేశారు.

పరిశ్రమల స్థాపనతో ఉపాధికి చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ పరిశ్రమలు విరివిగా స్థాపించి, ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించా లని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అమలయ్యే ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం అమలుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ పథకం కింద వ్యక్తిగత ఆహార శుద్ధి పరిశ్రమలు, గ్రూప్ పరిశ్రమలు ప్రారంభించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఎక్కువగా రైతు తయారీదారుల సంఘాలు, సహకార సంఘాలు, స్వయం సహాయక బందాలలో ప్రతి సభ్యునికి ఈ పథకం పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ పథకంలో పదిశాతం లబ్ధిదారు వాటా కాగా, 90 శాతం బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు అవకాశం ఉందని, యూనిట్ ఏర్పాటు చేసి మంచిగా రన్ చేసుకుంటూ 35 శాతం సబ్సిడీగా తిరిగి పొందవ చ్చన్నారు. ఈ పథకం జిల్లాలో ఎక్కువమంది వినియోగిం చుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సూక్ష్మ సేద్య పథకం ఈవో, కమిటీ కన్వీనర్ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి జె జ్యోతి, ఎల్డీఎం జయవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి ఆర్థిక సహాయం అందజేత



చికిత్సపొందుతున్న ఉపాధ్యాయినిని పరామర్శిస్తున్న బొడ్డు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గన్నవరం : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై ఎనికెపాడు అను హాస్పటల్లో చికిత్స పొందుతున్న స్వప్న అనే టీచర్ కు వైద్య సహాయం నిమిత్తం యుటిఎఫ్ ఆర్థిక సహాయంగా రూ. 1.11 లక్షలు అందించినట్లు మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు తెలిపారు. వివరాల్లోకి వెళితే గన్నవరం మండలం చిక్కవరం కండ్రిక పాఠశాలలో ఎంటిఎస్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న సిహెచ్ వెంకట నాగస్వప్న 16వ తేదీన పాఠశాలలో విధులు ముగించుకుని ఇంటికి వెళుండగా ప్రమాదకరమైన రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తలకు, ముఖానికి, కుడి చేతికి, ఇతర చోట్ల తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో ఆమెను అను అసుపత్రిలో చేర్చారు. అంతేగాక జనిటికల్ డిసార్డర్తో నడవలేని కుమారుడు కూడా వారికి ఉన్నాడని తెలిసింది. ఉపాధ్యాయులు తమకు తోచిన సాయం అందించాలని కోరారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు మరీదు వర ప్రసాద్ తదితరులు పరామర్శించారు.

అగస్తేశ్వర ఆలయానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-పెడన : పట్నంలో ఎంత ప్రసిద్ధిగాంచిన శ్రీ గంగా, పార్వతి సమేత అగస్తేశ్వర స్వామి ఆలయం (శివాలయం) శివనామ స్మరణలతో మార్మోగింది. కార్తీక మాసం నాలుగో సోమవారం అయినా కావడంతో వేకువ జాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. మహిళలు భక్తిశ్రద్ధలతో పలు పూజలు, నోములు నోచారు. ఆలయ ఈవో తిక్కి శెట్టి రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా ఎప్పటికప్పుడు ఆలయాన్ని పర్యవేక్షిస్తూ వచ్చే భక్తులకు కావలసిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పెడన పట్టణం, రూరల్ ప్రాంతాల నుంచి వేలాదిమంది భక్తులు త్రైవ క్షేత్రం దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా నాలుగో సోమవారం కావడంతో కేవలం పెడన శివాలయంలోని ఉదయం నుంచి సాయంత్రం వరకు 4,000 మంది పైగా భక్తులు స్వామివార్లను దర్శించుకున్నారని ఈవో



తిక్కశెట్టి మోహన్ రావు పేర్కొన్నారు. ఇంతటి బహత్తర కార్యక్రమానికి సహకరించిన పారిశుద్ధ్య కార్మికులకు, విద్యుత్ శాఖ, అలాగే పలు శాఖల అధికారులకు, సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు, నాయకులకు స్వచ్ఛందంగా సేవలందించిన పలు సంఘాల నాయకు లకు వాలంటీర్లకు ఆలయ ఈవో అభినందనలు తెలిపారు.

అంగన్వాడీ ప్రీ ప్రైమరీ పాఠశాల ప్రారంభం



మాట్లాడుతున్న ఎంఎల్ఎ వెనిగండ్ల రాము


ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : రాష్ట్రంలోని పేద వర్గాలకు ఆర్థిక ప్రగతిని చేకూర్చేలా కూటమి ప్రభుత్వం చేస్తున్న కషిలో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి అందిస్తున్న సహకారం అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఇటలీకి చెందిన కేర్ టు యాక్షన్ సంస్థ సహకారం రూ.30 లక్షల నిధులతో మండల కేంద్రమైన గుడ్లవల్లేరు ఇందిరానగర్ లో నిర్మించిన అంగన్వాడి ప్రీ ప్రైమరీ పాఠశాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ప్రముఖ బాలీవుడ్ నటుడు కబీర్ బేడి, ఏపీ ఎస్ డబ్ల్యూ సి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు సోమవారం ఉదయం ప్రారంభించారు. అనంతరం ప్రైమరీ పాఠశాలలోని ఇతర విభాగాలను సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ కేర్ టు యాక్షన్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న మంచి కార్యక్రమంలో ఇండియా స్టైలిష్ లెజెండరీ యాక్టర్ కబీర్ బేడి గుడ్లవల్లేరు రావడం సంతోషకరమని ఎమ్మెల్యే రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, కేర్ టు యాక్షన్ సంస్థ గ్లోబల్ అంబాసిడర్ రోమినా, పవర్ ప్రతినిధులు రోసారియో జక్కా, టిజియానా స్టాఫోలనీ, మండల కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సామాజిక సేవా భావాన్ని పెంపొందించుకోవాలి

- శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు



ప్రజాశక్తి-ఉయ్యూరు : విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు సామాజిక సేవాభావాన్ని పెంపొందించుకోవాలని శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రహ్మణ్యే శ్వరరావు పిలుపునిచ్చారు. ఎన్సిసిడేని పురస్కరించుకుని 16వ ఆంధ్రా బెటాలియన్ (మచిలీ పట్నం) కెప్టెన్ వేమూరి ఎలిజిబెత్రాణి ఆధ్వర్యంలో ఉయ్యూరులోని శిరీష రిహాబిలిటేషన్ కేంద్రంలో అనాథ పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, నిత్యావసర వస్తువుల కిట్లను ఎన్సిసి కేడెట్లు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాదల సుబ్రమణ్యేశ్వ రరావు మాట్లాడుతూ ఎన్సిసి డేని పురస్కరించుకుని ప్రతిఏటా ఎన్సిసి విద్యార్థులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ముదావహమన్నారు. విద్యార్థులు సేవా భావంతో ఉండటం ద్వారా సమాజం సన్మార్గంలో ప్రయాణిస్తుం దన్నారు. యువతను క్రమశిక్షణ దేశభక్తి గల పౌరులుగా అభివద్ధి చేయడంలో ఎన్సిసి ప్రముఖపాత్ర పోషిస్తుందని గుర్తుచేశారు. క్రమశిక్షణతో పాటు దేశభక్తి పెంపొందు తుందని వివరించారు. శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ మాదల సూర్య శేఖర్ మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా ఎన్ సి సి 16వ ఆంధ్ర బెటాలియన్ మచిలీపట్నం విభాగం ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. విశ్వశాంతి విద్యార్థులు నేడు ఇంజనీరింగ్, మెడికల్ విభాగాల్లో ఎన్ సి సి ద్వారా సీట్లు పొంది దేశ విదేశాల్లో మంచి స్థానాల్లో నిలిచారని గుర్తుచేశారు. శ్రీ విశ్వశాంతి విద్యాసంస్థల ప్రిన్సిపల్ కె.పద్మజావాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సన్మార్గంలో పయనించడంతోపాటు, సమాజంలో ఇంకా ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయ సహకారాలు అందించా లన్నారు. అనంతరం పమిడిముక్కల మండలం వీరంకిలాకులోని శిరీష రిహాబిలిటేషన్ ప్రాంతీయ కేంద్రాన్ని సందర్శించి అక్కడి విద్యార్థులకు కూడా పండ్లు, బిస్కెట్లు ఇతర నిత్యావసర వస్తువులు అందచేశారు. ఎన్ సి సి 16 ఆంధ్రా బెటాలియన్ మచిలీపట్నం విభాగం కెప్టెన్ వేమూరి ఎలిజిబెత్ రాణి, శిరీష రిహాబిలిటేషన్ ప్రిన్సిపాల్ మధులత, శిరీష రిహాబిలిటేషన్ స్పెషల్ ఎడ్యుకేటర్లు సుజాత, సరస్వతి, పద్మశ్రీ, శివపార్వతి, రత్నవేణి, వీణ, ఎన్ సి సి క్యాడేట్లు పాల్గొన్నారు.



రెహాన్ అభినందిస్తున్న ప్రిన్సిపాల్

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు గన్నవరం విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-గన్నవరం : ఈ నెల 26 నుండి 28 వరకు నధ్యాలలో జరుగనున్న ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లాల యస్జియఫ్ అండర్ -19 ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్లో గన్నవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు బి లక్ష్మి దుర్గ (ద్వితీయ సంవత్సరం బైపిసి) పి. కీర్తి (ద్వితీయ సంవత్సరం, యం.పి.సి), బి. మేఘన (ద్వితీయ సంవత్సరం యం.పి. సి) ఇ. సాహితి (ప్రథమ సంవత్సరం యం.పి.సి)లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పి ఉమాదేవి తెలిపారు. అలాగే వికేఆర్ కళాశాల (ప్రథమ సంవత్సరం యం. పి. సి) విద్య నభ్యశిస్తున్న ఏ. రెహాన్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు ను అభినందించారు.



పోటీలకు ఎంపికైన కొడాలి భవిజ్ఞ

జాతీయస్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి ఘంటసాల : అండర్-14 జాతీయ స్థాయి సాఫ్ట్బాల్ పోటీలకు గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కొడాలి భవిజ్ఞ ఎంపికయింది. చిత్తూరు జిల్లాలోని అరగొండలోని ఈషా విద్యానికేతన్ క్రీడా ప్రాంగణంలో ఈనెల 22, 23, 24 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలలో జడ్పీ హైస్కూల్ గోగినేనిపాలెం విద్యార్థిని కొడాలి భవిజ్ఞ జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ ఆటల పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు హర్ష వ్యక్తం చేశారు. త్వరలో నిర్వహించబోయే నేషనల్ గేమ్స్ పోటీల నందు జాతీయస్థాయిలో జరిగే అండర్-14 సాఫ్ట్ బాల్ పోటీలలో భవిజ్ఞ రాష్ట్ర జట్టు తరఫున ఆడుతుందన్నారు. ఈ సందర్భంగా జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన భవిజ్ఞను, శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గరికపాటి మారుతిని ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

28న వికలాంగులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి కష్ణాజిల్లా.విభిన్న ప్రతిభావంతుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు, వి.కామరాజు తెలిపారు. ఈ నెల 28 న విజయవాడ ఇందిరాగాంధి మున్సిపల్ స్టేడియంలో జరిగే ఈ పోటీలకు ఉమ్మడి కృష్ణాజిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు 6 నుండి 15 సంవత్సరాల లోపు, అలాగే 15 సంవత్సరాలు పైబడిన వారు పాల్గొనవచ్చన్నారు. బాల, బాలికలకు, పురుషులకు, మహిళలకు విడివిడిగా పోటీలు నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి కష్ణాజిల్లాలోని ఆసక్తిగల విభిన్న ప్రతిభావంతులు, ఆటల పోటీలలో పాల్గొని జిల్లా స్థాయి ఆటల పోటీలను వియజవంతం చేయాలన్నారు.



కార్మికుల జీతాలు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ పురపాలక సంఘ కార్యాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికుల జీతాలను సకాలంలో చెల్లించాలని జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు రెండు నెలలుగా జీతాలు అందజేయడం లేదని అన్నారు. పట్టణంలో వీధి కుక్కల సమస్య, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, సచివాలయ వ్యవస్థ పనితీరుపై కౌన్సిల్ సమావేశంలో నిర్ణయాలు తీసుకోని వాటిపై చర్యలు చేపట్టాలని, మున్సిపల్ కార్మికుల జీతాలను డిసెంబర్ 1వ తేదీన చెల్లించాలన్నారు. లేనిపక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఎంఎల్ఎ శ్రీరాం



జగ్గయ్యపేట: ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జి. లక్ష్మీ షా ని విజయ వాడలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జగ్గయ్యపేట శాసనసభ్యులు ఏపీ పిఏసి సభ్యులు శ్రీరామ్ రాజ గోపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ షాకు రాజగోపాల్ పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయులకు లయన్స్ క్వెస్ట్‌లో శిక్షణ



ప్రజాశక్తి- నందిగామ : లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ ఆధ్వర్యంలో నందిగామలోని కాకతీయ అపోలో ఇంగ్లేష్ మీడియం ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులకు రెండు రోజుల లయన్స్ క్వెస్ట్‌లో శిక్షణ నిర్వహించారు. లయన్స్ క్వెస్ట్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ డాక్టర్ యర్రంరెడ్డి గాంధీ ఆధ్వర్యంలో హైదరాబాదుకి చెందిన శిక్షకురాలు డాక్టర్ కె.లక్ష్మి మూర్తి విద్యార్థుల భావోద్వేగ నియంత్రణ, వ్యక్తిత్వ వికాసం, కుటుంబ సమాజ సత్సంబంధాల గురించిన విలువలతో కూడిన విద్యను అందించడంలో పాటించాల్సిన విషయాల గూర్చి శిక్షణ నిచ్చారు. కాకతీయ విద్యా సంస్థల డైరెక్టర్ కాపా రవీంద్ర ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి 40 మంది ఉపాధ్యాయులు పాల్గొనేలా ప్రోత్సహించారు. కార్యక్రమాన్ని జిల్లా గవర్నర్ గద్దే శేషగిరి ప్రారంభించగా ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా మల్టిపుల్ చైర్ పర్సన్ దామర్ల శ్రీశాంతి పాల్గొన్నారు. జిల్లా ఉప గవర్నర్ వి.వి.పి.ఎస్. ఆంజనేయులు, క్లబ్ అధ్యక్షులు మందడపు సీతారామయ్య పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం : పూర్ణచంద్రరావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రశ్నించే వైఖరి, నిజాలను నిగ్గదీసి అడగగలిగే నైజం న్యాయవాదులకు ప్రత్యేకంగా ఉంటుందని, బహుజన న్యాయవాదులు వీటిని ఆయుధాలుగా మలిచి ప్రజల బాగుకోసం ఉపయోగించాలని, బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, రిటైర్డ్ డీజీపీ డాక్టర్ జుజ్జవరపు పూర్ణచంద్రరావు న్యాయవాదులకు పిలుపునిచ్చారు. బిఎస్‌పి ఆధ్వర్యంలో విజయవాడలోని బహుజన లాయర్ల ఫోరమ్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో చట్టబద్ధమైన పాలన లేదని, కేవలం కులపాలన ఉందని వాపోయారు. అటు రాష్ట్ర సమస్యలపై, ఇటు ప్రత్యేకంగా దళితులు, బీసీలు, మైనారిటీల కోసం పోరాటానికి బహుజన లాయర్లు వారివంతు సాయం, మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కూడా ఒక న్యాయవాదేనని, ఆ స్ఫూర్తిని అందరం అలవర్చుకోవాలన్నారు. బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు బి.పరం జ్యోతి, ఇతర పార్టీ ముఖ్యనేతలు, లాయర్లు పాల్గొని మాట్లాడారు.

నేడు ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సంయుక్త కిసాన్ మొర్చా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు మేరకు మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న నందిగామ ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి దంతాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. దశాబ్దముల పాటు సంఘటిత శక్తితో కార్మిక లోకం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పోరేట్ అనుకూల 4 లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. **నందిగామ :** 26 నవంబర్ 2024న నందిగామ ఆర్డీవో ఆఫీస్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమ్మోలు సైదులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ పేర్కొన్నారు. సైదా, నాగరాజు, బేబీ, ప్రసాద్, రూత్తమ్మ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **ఎ.కొండూరు :** ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ 26న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఆ సంఘాల నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు పి.ఆనందరావు పిలుపునిచ్చారు. సోమవారం చీమలపాడులో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలివ్వాలని విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని అధిక ధరలను అరికట్టాలని కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి కూలీలకు కనీస కూలి రూ.600లు ఉండాలని, గుర్తింపు కార్డులిచ్చి రుణాలు మంజూరు చేయాలని ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



నందిగామలో మాట్లాడుతున్న చనుమోలు సైదులు



జగ్గయ్యపేటలో...



ఎ.కొండూరులో మాట్లాడుతున్న నాయకులు

పారిశుధ్య కార్మికులకు పిఎఫ్ జమ చేయాలి: సిఐటియు



వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ గవర్నమెంట్ హాస్పటల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు గత మూడు సంవత్సరాల నుండి కార్మికుల అకౌంటు నుండి పిఎఫ్ కట్ చేస్తున్నా కాని కాంట్రాక్టర్ దగ్గర నుండి కార్మికుల అకౌంట్లోకి జమకావడం లేదని, తక్షణమే కార్మికుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మూడు సంవత్సరాల నుండి కార్మికుల అకౌంట్లు డబ్బులు కాంట్రాక్టర్ దోచుకుటున్నారని పేర్కొంటూ నందిగామ ఆర్‌డిఓ బాలకృష్ణకు సిఐటియు నాయకులు, కార్మికులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లకు పిఎఫ్ నెంబర్లు, ఈఎస్ఐ కార్డు ఇప్పించాలని, ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్ధతిన అనేక సంవత్సరాలుగా విధులు బాధ్యతగా నిర్వహిస్తున్నారు. కాంట్రాక్టర్ కృష్ణ ప్రసాద్ ప్రతినెల సక్రమంగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా కార్మికుల ఎకౌంట్లో కాంట్రాక్టర్ పిఎఫ్ జమ చేయకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో పనిచేసే కార్మికులతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సిఐటియు నందిగామ నాయకులు కరి వెంకటేశ్వరావు, గవర్నమెంట్ హాస్పటల్‌లో పనిచేసే శానిటేషన్ వర్కర్స్ యూనియన్ కార్మికులు, ప్రభుదాస్, ఏసుమ్మ, ఏసుబాబు, కార్మికులు పాల్గొన్నారు.

వీధి కుక్కలు, పందుల బెడదపై వినతి

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరు గ్రామంలో పందులు, వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వాటిని అరికట్టాలంటూ మండల అభివృద్ధి అధికారికి సిపిఎం నాయకులు వినతిపత్రం అందించారు సిపిఎం నాయకులు. వీధి కుక్కలు రాత్రిళ్లు సంచరిస్తూ ద్విచక్ర వాహనాల వెంట పరిగెడుతూ భయాందోళనకు గురిచేస్తున్నాయని ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులపై వారం రోజుల్లోనే మూడుసార్లు దాడి చేశాయని అన్నారు. తాజాగా గ్రామానికి చెందిన గుర్రం చరణ్ సాయి వెంకట్ (8)పై శుక్రవారం వీధి కుక్కలు దాడి చేయగా హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు గుర్తు చేశారు. ఒక జి.కొండూరు గ్రామంలోనే కాకుండా మండలం మొత్తం కుక్కల బెడద ఉందని వాటిని అరికట్టాలని సిపిఎం నాయకులు పంది సాంబశివరావు, కొంక బాలకృష్ణ వినతి పత్రంలో పేర్కొన్నారు.

కొండూరు గ్రామంలో పందుల బెడద

జననివాసాల మధ్యనే కాకుండా తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయం, గవర్నమెంట్ స్కూల్స్ ఇలా ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పందులు స్వైర విహారం చేస్తున్నాయని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. పందుల పెంపకం దారులతో మాట్లాడి వాటిని అరికట్టాలని ఎంపిడిఒకు, జి.కొండూరు పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వరరావుకు సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. మండల కార్యదర్శి కొంక బాలకృష్ణ, సీనియర్ నాయకులు పంది సాంబశివరావు పాల్గొన్నారు.



కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి - జి.కొండూరు : జి.కొండూరులో వేములకొండ సాంబశివరావు బ్రదర్స్ ఆధ్వర్యంలో గడ్డ మడుగు రోడ్డులోని చెన్నకేశవ స్వామి గుడి ఎదుట ఘనంగా 24వ కార్తీక అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి జోగి రమేష్ హాజరయ్యారు. స్వయంగా జోగి రమేష్ భక్తులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నక్యాంటీన్ సందర్శన

ప్రజాశక్తి - నందిగామ : అన్న క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపుతున్నామనే సంతోషం తనకు ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చెప్పారు. సోమవారం నందిగామ పురపాలక రైతు బజార్ వద్ద ఉన్న ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ సందర్శించి పేదలకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014-2019 మధ్య టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్వహించిన అన్న క్యాంటీన్లను గత వైసిపి ప్రభుత్వం మూసివేసిందన్నారు. అధికారంలోకి వచ్చాక తిరిగి అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. పేదలకు అన్నం పెట్టే ఈ మంచి కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములై తమ వంతుగా విరాళాలివ్వాలని కోరారు.

వయోజన విద్యా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి గ్రామంలో వయోజన విద్య కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్ ప్రారంభించారు. సత్య ట్రస్టు, ఫిలిగ్జినియా సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ నంద్రు గోపాల్‌రావు (ఎస్‌సి కాలనీలో) ప్రార్థన మందిరంలో సోమవారం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఏఐసీసీ నియోజకవర్గ ప్రెసిడెంట్ కూరపాటి దయ, మాజీ సర్పంచ్ ముల్లపాటి శరత్ హాజరయ్యారు. ఎస్సీ సెల్ నాయకులు పిల్లి గోవర్ధన్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లెబోయిన నాగరాజు, నియోజకవర్గ ఆర్గనైజేషన్ సెక్రటరీ కొత్తపల్లి పుష్పరాజు, కొత్తపల్లి వెంకటరత్నం, వార్డ్ మెంబర్ చింత మహేష్ మహిళా మండలి అధ్యక్షురాలులు, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

'చలో విశాఖ' కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం నియోజకవర్గం ముఖ్య కార్యవర్గ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే "బహుజన ధర్నా"ను విజయవంతం చేయాలని కోరుతూ ఆ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజు, రాష్ట్ర కార్యదర్శి కొదమల ప్రభుదాసు, బీసీ సమన్వయ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు అంగడాల పూర్ణచంద్ర రావు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పుష్పరాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 1వ, తేది విశాఖపట్నంలో జరిగే "బహుజన ధర్నా "లో రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ పాల్గొంటారని, ఈ ధర్నా కు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించాలని కోరారు.

ఆర్యవైశ్య సమాజం అధ్యక్షుడిగా మురళీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరువూరు : ఆర్యవైశ్య సమాజం తిరువూరు కమిటీ అధ్యక్షుడుగా గుడిమెట్ల మురళీ నాల్గోసారి ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈనెల 24న జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో 330 ఓట్ల మెజార్టీతో మురళీ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి కొత్తకొండ ప్రసాదరావు తెలిపారు. ఆయనతో పాటు ఉపాధ్యక్షులుగా దారా వెంకట ఉపేంద్రరావు, కార్యదర్శిగా దొడ్డా విఎన్ ఎస్ కెఎస్ గుప్తా, సంయుక్త కార్యదర్శిగా చిత్తలూరు నరసింహరాజు, కోశాధికారిగా జూలురు వెంకటరమణయ్య, సభ్యులుగా కట్టమూడి సోమ శేఖర్, గుడిమెట్ల నాగ వెంకట జగన్నాథరావు, తదితరులు ఎన్నికయ్యారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 7
మంగళవారం 26 నవంబర్ 2024

మండల సమావేశంలో రైతుల సమస్యలపై గరంగరం

ప్రజాశక్తి-పెడన : రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని పెనుమల్లి సర్పంచ్ గరికిపాటి రామానాయుడు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాజులపాటి వాణి అచ్యుత్‌రావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుమల్లి సర్పంచ్ గరికపాటి రామానాయుడు, చేవెంద్రా ఎంపీటీసీ అంకె గిరిబాబు అలాగే కొంకేపూడి, కమలాపురం సర్పంచ్‌లు దావు బైరవలింగం, శ్రీనివాసరావులు వ్యవసాయ శాఖ ఇంచార్జ్ అధికారిని నూరినిసా రాకపోవడంపై అగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రామానాయుడు మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో దాదాపు 60 శాతానికి పైగా వరి కోతలు పూర్తయ్యాయన్నారు. కానీ రైతు భరోసా కేంద్రాల ద్వారా కేవలం 1600 క్వింటాళ్లే కొనుగోలు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది వైసిపి ప్రభుత్వం లో తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. అలాగే కమలాపురం సర్పంచ్ మాట్లాడుతూ రైతులకు మినుము విత్తనాలు కేజీ 98 రూపాయలకి రైతు సేవ కేంద్రాల్లో విక్రయిస్తున్నారన్నారు. కానీ బయట మార్కెట్లోని 80 నుంచి 90 కే ఇస్తున్నారని,. బహిరంగ మార్కెట్ కన్నా సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం అధిక ధరలకు విక్రయించడం ఏంటంటూ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్, ఇంచార్జ్ ఎంపిడిఓ మద్దాల జయరాం, వైస్ ఎంపీపీ లు వరప్రసాద్, పరసా వాకలమ్మ, జడ్పిటిసి సభ్యుడు అజ్జా నగేష్ పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోలుపై ప్రశ్నిస్తున్న పెనుమల్లి సర్పంచ్



మాట్లాడుతున్న కె. రామకృష్ణ

అదానీని అరెస్ట్ చేయాలి

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-గన్నవరం స్త్ర అమెరికాలో ముడుపులు చెల్లించిన ఆదానీని అరెస్ట్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సోమవారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గం, జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆదాని ముడుపులపై మోదీ ఇంతవరకు అరెస్టుపై ప్రకటన చేయలేదని విమర్శించారు. మోదీ ప్రధానిగా ఉన్న పది సంవత్సర కాలంలో ఆదానికి వేలకోట్ల సంపద పెరిగాయని, పేదలు మరింత పేదవారయ్యారన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగించటం జగన్, చంద్రబాబుపై నెపం వేయటం సరికాదన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు కేంద్రం పరిష్కరించాలని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రవేటికరణ విరమించుకోవా లన్నారు. రాష్ట్ర సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యులు కె వి వి ప్రసాద్, జిల్లా కార్యదర్శి టి తాతయ్య, కె వి వి ప్రసాద్, గన్నవరం సీపీపీ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు పాల్గొన్నారు.

ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక ఏలూరురోడ్డు బైపాస్-రోడ్డు జంక్షన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అర్క మల్టీ స్పెషాలిటి ఆసు ప్రతిని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్, ఎన్‌టిఆర్ స్టేడియం వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఐఎంఏ గుడివాడ శాఖ అధ్యక్ష, కార్య దర్శులు పాలడుగు వెంకటరావు, పిన్నమనేని శ్రీరామకృష్ణప్రసాద్, ప్రముఖ వైద్యులు మాంగటి శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని బాబ్జీలు పాల్గొన్నారు.

ర్యాలీ జయప్రదం చేయాలని కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం : స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26వ తేదీన బందరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో పాల్గొనాలని కోరుతూ సోమవారం సూరంపల్లిలో కరపత్రాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు జీవనం కష్టంగా మారిందని, పాలకులు ఏ విధంగా స్పందించడం లేదని సిఐటియు నాయకులు తాతబ్బాయి అన్నారు. ప్రజలంతా పోరాటాల్లోకి రావాలని కౌలు రైతు సంఘం నాయకులు ఏసుదాసు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అలాగే బాపులపాడు మండలం బండారుగూడెంలో కౌలు రైతు సంఘం నాయకులు లెనిన్ బాబు కరపత్రాలు పంపిణీ చేశారు. 26న ప్రజలు బందరు రావాలని కోరారు.**ప్రజాశక్తి-బంటుమిల్లి** : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలనలపై, మంగళవారం మచిలీపట్నంలో జరిగే ర్యాలీ, సభను జయప్రదం చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం కృత్తివెన్ను మండలం నీలిపూడి గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. రైతు సంఘం కష్ణాజిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, రైతు సంఘం నాయకులు లంకదాసుల అజయ్ ఘోష్, పాశం వెంకటేశ్వరరావు,యం.ఆంజనేయులు, శివనాగ వర ప్రసాద్, పుప్పాల నాగేశ్వరరావు, పాశం రామారావు, శివ, మురళి కష్ణ పాల్గొన్నారు. మునిపెడ, చెరుకుమిల్లి తదితర గ్రామాల్లో కూడా కరపత్రాలు పంపిణీ చేశారు.


గన్నవరం మండలం సూరంపల్లిలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం


కృత్తివెన్ను మండలంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృవ్యం


చెక్కులు అందిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 29 మంది లబ్ధిదారులకు రూ 21 లక్షల ఒక వెయ్యి 297 సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ద ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి అధిక ప్రాధాన్యతీస్తుందని తెలిపారు. నియోజకవర్గ యువ నాయకులు మండల వెంకట్రావు, పలువురు కూటమి నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

పలుచోట్ల శంకుస్థాపనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలోని గంగానమ్మ తల్లి శిఖర ప్రతిష్ట, కోదండ రామస్వామి రామాలయం శంకుస్థాపన, పుట్టలమ్మ మండపంల కార్యక్రమాలను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాల నిర్మాణదాత వెల్లంకి ఉమా శంకర్‌ను ఎమ్మెల్యే అభినందిం చారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడివాడ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, శివ ప్రసాద్, జానీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్వారీల్లో మహిళలకు రాత్రి సమయాల్లో విధులు

ప్రజాశక్తి-చల్లపల్లి : ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు తుంగలో తొక్కి అనుకూలమైన వారికి మినహాయింపులు ఇచ్చి మహిళలను ఇసుక క్వారీల వద్ద అర్ధరాత్రిలో డ్యూటీలు వేయటంపై అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిఎల్‌ఓగా రెవెన్యూ సిబ్బంది అయిన వీఆర్వోలను వీఆర్‌ఏలను ఎంపిక చేయాల్సి ఉంది. వారు లేని చోట సర్వేయర్లకు తర్వాత పంచాయతీ కార్యదర్శులకు తరువాత మిగిలిన సచివాలయ సిబ్బందిని నియమించాల్సి ఉంటుంంతీ. అయితే చల్లపల్లి మండలంలో ఒక్క విఆర్‌ఓకు గాని, ఒక వీఆర్‌ఏకు గాని, సర్వేయర్లకు గాని బిఎల్‌ఓ డ్యూటీలు వేయలేదు. తహసిల్దార్ కార్యాలయం పర్యవేక్షణలో ఉండే వీఆర్వోలు, సర్వేయర్లు... వీఆర్‌ఏలు అందుబాటులో ఉన్నప్పటికీ వారిని పక్కన పెట్టి ప్రాధాన్యత క్రమంలో చివరన ఉన్న వారికి బిఎల్వో డ్యూటీలు వేయటంపై పలు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బిఎల్వోలుగా నియమిస్తున్నట్లు ముందుగా చెప్పకుండా ఆర్డర్ వేసి బూత్‌ల వద్ద డ్యూటీకి వెళ్ళమని చెప్పటం ఎంతవరకు న్యాయమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క హౌస్ హోల్డ్ సర్వేలు, ఎన్పీసీఐ లింక్ సర్వేలు మరియు ఆపార్ ఐడి కోసం వద్ద ఆధార్ వెరిఫికేషన్ వర్క్ జరుగుతుండగా... మరోపక్క పంచాయతీ కార్యాల యాలలో హౌస్ టాక్స్ డిజిటల్ వర్క్ లలో రాత్రి పొద్దు పోయే వరకు డ్యూటీలు చేస్తున్నారు. అర్ధరాత్రులు ఇసుక క్వారీ వద్ద పోలీసులు కాపలాకాయాలంటూ ఆర్డర్ జారీచేయడం పై మహిళా పోలీస్ లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాపలా వేళలు సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు అర్ధరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మహిళలకు కూడా కేటాయించారు. రెవెన్యూ సిబ్బంది ఆపలేని ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్లను తాము ఆపగలమా అని మహిళా పోలీసులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే మహిళలపై అఘాయిత్యాలు చేస్తున్న ఆకతాయిలు ఉన్న సమాజంలో ఊరికి దూరంగా జనసంచారం లేని నదీ ప్రాంతాల్లోని ఇసుక క్వారీల వద్ద అర్ధరాత్రిలు మహిళలకు డ్యూటీలు వేయటంపై ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తామని చెబుతున్నప్పటికి భద్రత లేని ప్రాంతాలలో డ్యూటీలు వేయటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. అధికారులు స్పందించి ఇసుక క్వారీల డ్యూటీలు వేయవద్దని వేడు కొంటున్నారు.

గుడ్లవల్లేరు కళాశాల హాస్టల్లో ఎలాంటి కెమెరాలు లేవు : కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లేడీస్ హాస్టల్ బాత్రూమ్స్‌లో ఎటువంటి హిడెన్ కెమెరాలు లేవని జిల్లా కలెక్టర్ డి కె బాలాజీ,జిల్లా ఎస్పీ ఆర్.గంగదరావులు సంయుక్తంగా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల వద్ద కూడా ఎటువంటి బాత్రూం ఫోటోలు గాని వీడియోలు గాని లేవఅని స్టేట్ ఫారెన్సిక్ లేబరేటరీస్ పరీక్ష ద్వారా నిర్ధారణ అయినట్లు వారు తెలిపారు.

ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి, మిషన్ సాక్ష్యంలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హతలు కలిగిన అనుభవం ఉన్న వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా అభివద్ధి, శిశు అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి ఎస్.సువర్ణ ప్రకటనలో తెలిపారు. 25-42 మధ్య వయసు ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కాంట్రాక్ట్ పద్ధతిన ఒక సంవత్సర కాలానికి భర్తీ చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు తమకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్ల నకలు ఏదేనా గజిటెడ్ అధికారి వారిచే అటేస్టేషను చేయించి, వాటిని పూర్తి చేసి రిజిస్టర్ పోస్ట్ ద్వారా జిల్లా మహిళా, సంక్షేమ, సాధికారిత అధికారిణివారి కార్యాలయం, డోర్. నెం. 93-6, ఉమా శంకర్ నగర్ మొదటి లైన్, ఎస్.ఎస్.ఆర్. అకాడమి, కానూరు, కృష్ణాజిల్లా వారికీ డిసంబర్ 7 సా.5.00 గంటల లోపు పంపాలన్నారు. పోస్టుల వవరాలకు www.krishna.nic ను చూడాలన్నారు. కృష్ణాజిల్లాకి సంభందించిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవలాన్నారు.

బిల్లులు చెల్లించాలని వినతి



ప్రజాశక్తి-చల్లపల్లి : రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఎండి పి. రాజాబాబును ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. స్థానిక కార్యాలయంలో సురేష్ బాబు మాట్లాడుతు గత ప్రభుత్వం లో నిలిచి పోయిన పేదలకు చెందిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, రావాల్సిన బిల్లులు చెల్లించాలని ఎండి ని కోరినట్లు తెలిపారు. నూతనంగా మంజూరు చేయబోయే ఇళ్లలో అర్హులైన ప్రతిఒక్క పేదవాడికి అవకాశం కల్పించాలని కోరినట్లు వివరించారు.సురేష్ బాబు వినతుల పట్ల ఎండి రాజా బాబు సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ బిల్లులు అన్నీ చెల్లిస్తున్నామని, ఇంకా ఎవరికైనా ఇళ్ళు నిర్మాణం చేసి బిల్లులు రాకపోతే తన దష్టికి తీసుకు రావాలని ఎండి రాజబాబు చెప్పినట్లు సురేష్ బాబు వివరించారు.

పరామర్శ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ పంచాయతీ శివారు కొత్తపేట గ్రామంలో అనారోగ్య కారణంగా ఆదివారం మృతి చెందిన కూనపరెడ్డి రాజ్యం కుటుంబ సభ్యులను ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు పరామర్శించారు. సోమవారం ఆ కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు ఆయన సోదరుడు విక్కు ర్తి రాంబాబు, ఆయన అనుచరులు పులిగడ్డ చంద్ర, బొప్పన రమణ, బర్మా శ్రీనివాసరావు, రేపల్లె ఈశ్వరరావు, బర్మా బుజ్జి రేపల్లె ముసలయ్య ఉన్నారు.


కూనప రెడ్డి రాజ్యం కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న విక్కుర్తి


ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

కుంభకోణాల అదానీని అరెస్టు చేయాలి

విజయవాడ : అదాని ఒప్పందాలను, స్మార్ట్ మీటర్లను, ఉపసంహరించుకోవాలని అదానితో కుమ్మక్కైన మోడీ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. అదాని అరెస్టు, ఒప్పందాల రద్దు, స్మార్ట్ మీటర్ల నిలిపివేత కోరుతూ సింగనగర్ 61వ డివిజన్లో శాంతినగర్ భాస్కర కొట్టు సెంటర్లో సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు. సిపిఎం నగర నాయకులు చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కార్యదర్శి వర్గ సభ్యులు కరోతి దుర్గారావు మాట్లాడారు. కుంభకోణాల అదానిని వెంటనే అరెస్టు చేయాలని, అదానీ అవినీతికి, మోడీ ప్రభుత్వ ఒత్తిళ్లకు లొంగి ఒప్పందాలు చేసుకున్న వైసిపి ప్రభుత్వంపై విచారణ చేసి, దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లను తక్షణమే ఆపాలని, టిడిపి ప్రభుత్వం అదానీ ఒప్పందాలను రద్దుచేసి చిత్తశుద్ధిని రుజువు చేసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడిచినా మోడీ జగన్ ప్రభుత్వాలు కుదుర్చుకున్న అవినీతి ఒప్పందాలను కొనసాగించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సిపిఎం కార్యదర్శి సి హెచ్.అరుణ, నాయకులు ఎం.రమణమ్మ, ఎం.శివమ్మ, ఆర్.శివ, పార్వతి, ఎం.శ్రీను, ఎ.లీలాసాగర్, వి.మహేష్ .తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలూ అవసరం

ప్రజాశక్తి - ఎ.కొండూరు, గంపలగూడెం : బాలికలు క్రమశిక్షణతో చదువుతూ, క్రీడల్లో రాణించి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని మదర్ థెరిసా ట్రస్ట్ చైర్మన్ కోటగిరి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఎ.కొండూరు కస్తూరిబా విద్యాలయంలో బాలల దినోత్సవం సందర్భంగా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగిన ఆటల పోటీల్లో గెలుపొందిన బాలికలకు మదర్ థెరిసా ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. నేడు బాలికలు అనేక రంగాల్లో తమ ప్రతిభను కనబరుస్తున్నారని ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకొని తమ లక్ష్యాలను నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో బాలికలకు నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా విద్యాలయం ప్రిన్సిపాల్ షేక్.మీరున్నుసా విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.


ఆటల పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సోషల్ మీడియాలో మంచిని అనుసరించాలి

సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యువతీ, యువకులు సోషల్ మీడియాలో ఉన్న చెడు వైపు వెళ్లకుండా మంచిని అనుసరిస్తూ తమ జీవితాలను సన్మార్గంలో తీర్చిదిద్దుకోవాలని సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. ఎస్ఆర్ఆర్, సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాలలో సోమవారం ఏర్పాటు చేసిన సోషల్ మీడియా దుర్వినియోగం బాధ్యులు కావటంపై అవగాహన కల్పించడం, సైబర్ బెదిరింపు, వాటి ప్రభావంపై అవగాహనపై ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌కు సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారధి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సోషల్ మీడియా దుర్వినియోగంపై యువతలో అవగాహన కల్పించాలన్నారు. మనకు తెలియకుండానే మనం సోషల్


మాట్లాడుతున మంత్రి సారథి

మీడియాకి ఎడిక్ట్ అయిపోతున్నామన్నారు. ఇటీవల తన నియోజకవర్గంలో రిటైర్డ్ అయిన ఒక నర్సు అకౌంట్ లోంచి దాదాపు రూ.40 లక్షలు సైబర్ నేరగాళ్లు దోచుకున్నారన్నారు. ఏలూరు ఎస్పీ ఆధ్వర్యంలో వేగంగా విచారణ జరుగుతుందన్నారు. చెడు గురించి ఎక్కువగా మాట్లాడే వారికి నేడు ఆదరణ ఎక్కువగా ఉంటోందన్నారు. అలాంటి విషయాలను యువతీ, యువకలు ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ను యువతీ, యువకులు విద్య, ఉపాధి, కమ్యునికేషన్ కు వేదికగా ఉపయోగించుకోవాలన్నారు. లోన్ యాప్ ల ద్వారా కూడా అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, దీనిపై ముఖ్యంగా యువతీ, యువకులు జాగరూకతతో అడుగులు వేయాలన్నారు. ఇలాంటి వాటికి సహకరించిన వారికి కూడా శిక్షలు పడతాయన్నారు. సభా అధ్యక్షురాలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ నేడు సాంకేతిక అనేది అభివృద్ధికి అడ్రస్‌గా మారుతుందన్నారు. ఒకసారి గూగుల్‌తో కనెక్ట్ అయ్యామంటే మన ప్రతి మూమెంట్ తెలుసుకోవడం చాలా సులువవుతుందన్నారు. సోషల్ మీడియాపై యువతీ, యువకులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వర్క్ షాపులో కాలేజీయేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా, 23 డివిజన్ కార్పొరేట్ వి. రాజేశ్వరి, శ్రీమతి తిరుమలేశ్వరి, చేకూరి శ్రీపతిరావు, డాక్టర్ టీడీ విమల తదితరలు పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

అన్యాయంగా మా పొట్ట కొట్టారు

ప్రజాశక్తి - జి. కొండూరు : మూడున్నరేళ్లుగా జి.కొండూరు జడ్పీ హైస్కూల్‌లో వంట ఏజెంట్‌గా పని చేస్తున్న తనపై ఒక్క ఆరోపణ లేకపోయినప్పటికి వారి సొంత వారిని నియమించుకునేందుకు అధికార పార్టీకి చెందిన కొందరు వేరే వారిని నియమించారని ఉంద్రకొండ విజయ ఆవేదన వ్యక్తం చేశారు. తిరిగి తనను విధుల్లోకి తీసుకోవాలని ఎంపిడిఒ రామకృష్ణ నాయక్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఇదే పాఠశాల నైట్ వాచ్‌మెన్ గా పని చేసిన సుధాకర్‌ని సైతం రాజకీయ వివక్షతోనే తొలగించరంటూ బాధితుడు ఎంఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు.



'పది' విద్యార్థులకు మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : మారిన సిలబస్‌కు అనుగుణంగా రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను గ్రామానికి చెందిన కె.ఆనంద్ సౌజన్యంతో గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయిని జి.ఆదిలక్ష్మి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాతకు విద్యార్థులు, ఉపాధ్యాతులు సాయిరాం, రాజేంద్ర ప్రసాద్, రాం ప్రదీప్, రామారావు, సుదర్శన్, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, రాము తదితరులు అభినందించారు.

హిందుస్థాన్ పెట్రోలియం ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : హిందూస్తాన్ పెట్రోలియం ఎస్‌సి, ఎస్‌టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌత్ సెంట్రల్ జోన్ త్రైమాసిక సమావేశం సోమవారం నగరంలో జరిగింది. ఈ సమావేశానికి సిజిఎం సౌత్ సెంట్రల్ జోన్ రిటైల్ బెన్నీ సి థామస్, జిఎం సౌత్ సెంట్రల్ జోన్ ఎల్‌పిజి మహేష్ రామ్, హెచ్‌ఆర్ సౌత్ సెంట్రల్ జోన్ హెడ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. హిందూస్తాన్ పెట్రోలియం ఎస్‌సి ఎస్‌టి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు పొన్నపాటి రత్నాకర్ బాబు, వైస్ ప్రెసిడెంట్ హిమాన్షు చౌదరి, సెక్రటరీ జయానంద్. ఇతర సభ్యులతో పాటు, వారు వివిధ


సమావేశానికి హాజరైన సౌత్ సెంట్రల్ జోన్ సభ్యులు

కార్యకలాపాలు, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రతిపాదనలు సంస్థ ముందుకు వెళ్లే మార్గాలపై చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - తిరువూరు : ఏడో స్క్యేమార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 24న విజయవాడ చెన్ను రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర పోటీల్లో తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినులు బక్కాకావ్యశ్రీ, పోదెమ్మలు 32 వెయిట్ కేటగిరీకి సంబంధించి కె1 కవాతులో బంగారు పతకం సాధించి డిసెంబర్ 7,8,9 తేదీల్లో హర్యానాలో జరిగే జాతీయ పోటీలకు అర్హత సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయిని సుకన్య తెలిపారు. 62 వెయిట్ కేటగిరీలో లోగో ఫైట్‌లో పదో తరగతి విద్యార్థిని షేక్ నెహా ఆజ్మీ వెండి పతకాన్ని సాధించిందని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాలలో సోమవారం విద్యార్థులను ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు నరేంద్ర, ఉపాధ్యాయులు అభినందించారు.



రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి


వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - విస్సన్నపేట : రాజ్యాంగ దినోత్సవం ప్రభుత్వం అధికారికంగా జరపాలని ప్రభుత్వాన్ని జై భీమ్ క్షేత్రం అధ్యక్షులు రావణబ్రహ్మ డిమాండ్ చేశారు. విస్సన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుండి పదో తరగతి పిల్లలకు అంబేద్కర్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1949 నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగాన్ని భారత ప్రభుత్వం ఆమోదించిందన్నారు. దేశం పరిపాలించడానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయిందని అంబేద్కర్ ఈ రాజ్యాంగాన్ని 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో పూర్తి చేశారన్నారు. అంబేద్కర్ జీవిత చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి జి. కొండూరు : మండలం వెలగలేరు సొసైటీ పరిధిలో, అన్ని పిఎసిఎస్, ఆర్ఎస్‌కె పరిధిలో ధాన్యం కొనుగోలు ప్రారంభమైనట్లు మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి రామ్ కుమార్ తెలిపారు. సోమవారం నుండి లారీలు లేదా ట్రక్కుల ద్వారా మిల్లులకు చేరవేత ప్రారంభమైనదిని రైతులు వినియోగించుకోవాలని అన్నారు. రైతులందరూ ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు మాత్రమే అమ్ముకోవాల్సిందిగా తెలిపారు. ధాన్యం నగదును ప్రభుత్వం రైతులకు 48 గంటల లోపలనే వారి వారి ఖాతాలలో జమ చేస్తుందన్నారు. అన్ని సొసైటీల్లో కావలసినంత సంఖ్యలో గోనె సంచులు సిద్ధంగా ఉంచడంతో పాటు రవాణా వాహనాలు హమాలీలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కందులపాడు అభ్యుదయ రైతు ఆల్లూరి రాజబాబు, వెలగలేరు పిఎసిఎస్ సెక్రటరీ స్వామి, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.